25వ కథ

# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక

రేణుకకు మొగుడితో ఎలా వేగాలో తెలియటం లేదు. తనకు తోచిన రీతిలో అతన్ని మార్చ డానికి చూస్తోంది; చాలా విచిత్రమైన విధానం అవలంభిస్తోంది ... చివరికి ఏమవుతుందో?

అసలు చిక్కంతా ఆయన స్వభావం వల్లనే వచ్చింది. 'మనిషి అలా తయారవ్వటానికి దోహదం చేసిన కారణాలు ఏమిటో' అనుకొంది రేణుక. 'అయినా అంత అనుమానం ఏమిటి బాబూ, అని తన ఫ్రెండ్స్‌తో మొత్తుకుంటే వాళ్లు చెప్పారు –

సాధారణంగా మొగవాళ్లలో చాలా మందికి పెళ్లాం మీద అనుమానం ఉంటుందట. బయట ఆడవాళ్లని పొందాలని తనెలా చూస్తున్నాడో, తన భార్య అలాగే చూస్తుందని వారి నమ్మకంట. 'మగవాడు చెడిపోదా మని చూసినా అవకాశాలు రావు. డబ్బిచ్చి సుఖం కొనుక్కోవాలసిందే. అదే ఆడది చెడిపోడానికి నిశ్చయించుకొందంటే చిటికేస్తే పరిగెత్తుకు వచ్చేందుకు మగాళ్లు క్యూలో నుంచుంటారు. ఒకసారి పెళ్లయిపోతే చాలు కడుపు వస్తుందని భయపడనూ అక్కర్లేదు. మొగుడి మీదకు నెట్టేయ వచ్చు. అందువల్ల పెళ్లయిన ఆడది మొగుడి డబ్బుతో కొవ్వు పెంచుకొని ఇంకోణ్ని ఆకర్షించి తాపం తీర్చుకో వచ్చు. అందుకన్ని ఆడదాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి' ఇదీ మగవాళ్ల లాజిక్, తెలుసుకో అంది తన ఫ్రెండు.

ఆమె చెప్పినది ఎంతవరకూ నిజమో తనకు తెలియదు కానీ తనొక విషయం గమనించింది. కొంత వయసువచ్చాక, మొగాడికి సామర్థ్యం తగ్గిపోతుంది. బయట పనుల్లో అలసిపోవడం వల్ల సంసారం చేయడానికి ఓపిక ఉండదు. కానీ ఇంట్లో ఉన్న ఆడదానికి దాని గురించి ఆలోచించడానికి చాలా తీరిక ఉంటుంది. ఆమె టీవీలోనో కథల్లోనో ఉన్న శృంగార సన్నివేశాల గురించి మాట్లాడబోతే మొగాడికి భయం. ఆమెకు కావలసినంత తాను అందించటం లేదు కాబట్టి పక్కదారులు పడుతుందేమోనన్న అనుమానం. 'నాకు కోరిక ఉన్నా మీ వల్ల కాదంటే నేనేమీ అనుకోను' అని నోరువిప్పి ఏ భార్యా చెప్పలేదు కదా!

తనమట్టుకు తనకు ఓ సెక్స్ జోక్‌కు పగలబడి నవ్వాలంటే భయం. మొగుడు వచ్చి చూసి అదేమిటని అడిగి, "ఏమిటీ వెధవ టేస్టు? సిగ్గుండాలి" అని తిడతాడు. పెళ్లయిన కొత్తలో ఆ జోకులన్నీ ఆయనకి కంఠోపాఠమే. ఇప్పుడు చదవడమే కాదు, అలాటి పుస్తకాలు ఇంట్లోకి తెచ్చుకున్న తిడతాడు'.

భానూప్రసాద్



పక్కింటివాళ్లతో, మాట్లాడినా వినుక్కొంటాడు. మగాళ్లనే కాదు, ఆడవాళ్లతో మాట్లాడినా సరే. "అమ్మలక్కలు కూచుని ఏం మాట్లాడుకుంటారు? 'అది వాడితో తిరుగుతోంది. ఏడు దాన్ని లేవుకుపోయాడు. ఆ సినిమా హీరోయిన్, హీరో పెళ్ళి కాకుండానే కలిసి కాపురం చేస్తున్నారట' ఇవేగా? ఎందుకొచ్చిన కబుర్లు?" అని ఈసడిస్తాడు. అవన్నీ వింటే తనకూ లేచిపోవాలనీ, పారిపోవాలనీ ఆయిడియాలు వస్తాయని ఈయన భయం కాబోసు.

ఆయన వచ్చే టైముకు గుమ్మంలో నిలుచుంటే తిడతారు. అన్ని గుమ్మాలకూ కర్టెన్లు ఉండాల్సిందే, కిటికీలక్కూడా. గుమ్మంలో నిలబడకుండా కర్టెను తీసి చూస్తూన్నా కోపమే. ఇంటికి వచ్చిన వాళ్లకు తనను పరిచయం చేయరు. తనకు కాలక్షేపం ఎలా? అడిగితే కూచుని రామాయణం, భారతం చదువుకోమన్నారు.

తనకు కాపలా కాయడానికి ఇంటికి పెందరాళే వచ్చేస్తారు కూడా. కొన్ని రోజులు సేల్స్ లైన్‌లో ఉంటే ప్రమోషన్ ఇస్తానన్నారు కంపెనీ వాళ్లు. వద్దనేసారీయన. కాంప్‌లు వెళ్లాల్సి వస్తుందిట. ఆయన అటు వెళ్లగా చూసి తనెవరితోనైనా కులికితే? అన్న భయం ఆయనది. ఏవైనా ఫంక్షన్లు వచ్చినా ఆయనతోనే రావాలి, ఆయనతోనే వెళ్లాలి. పుట్టింట్లోనైనా సరే, నాలుగు రోజులు విడిగా ఉంటానంటే "ఎందుకు? అక్కర్లేదు, పాతక్లాసుమేట్లు ఎవరైనా ఉన్నారా?" అంటారు. 'మొగ క్లాసుమేట్సు' అని ఆయన భావం అని తనకు తెలుసు. జవాబు చెప్పదు. నోర్మూసుకుని, తలవంచుకొని ఆయనతో కదిలి వచ్చేస్తుంది.

లోకంలో అందరూ ఇలాగ ఉండడం సాధ్యంకాదు. ఈయనిలా తయారవడానికి బాల్యంలో ఏదైనా జరిగి ఉంటుందేమో వాకబు చేయబోయింది. ఈయనను తరచి, తరచి అడిగినా బాల్య విశేషాలు చెప్పలేదు. వాళ్ల ఊరావిడ ఒకావిడ కలిసింది. తను అడగ్గా, అడగ్గా చెప్పకొచ్చింది .

తన మామగారు ఓ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో పని చేసేవారట. అర్ధ రాత్రనక. అపరాత్రనక లోడింగు, అన్‌లోడింగూ అంటూ బయట తిరిగేవారట. అత్తగారు ఆవిడ మరిదివి మరిగిందట. ఆ మరిదేమో ఉద్యోగం సద్యోగం లేకుండా అన్నగారింట్లో పడి తింటూ వదిన గారిని వశపరుచుకున్నాడట. వాడికి తల్లి సపోర్టుట కూడా. తన మామగారు సవతి కొడుకాయె. మావగారికి క్రమంగా ఈ విషయం తెలిసిందట కానీ కాపురం బజార్న పడేసుకోలేక పెళ్లాన్ని వదిలేయకపోయినా ఆమెను చావగొట్టేవాడట. ఆవిడ కసికొద్దీ ఇంకా విచ్చలవిడిగా పిల్లల ఎదుటే మరిదితో సరసాలాడేదట.

ఇవన్నీ చూసిన కుర్రవాడి మనస్సు ఎలా తయారవుతుందో ఊహించుకోగలిగింది. తన తల్లే అలాంటిదయినపుడు లోకంలో ఆడవాళ్లందరూ పతివ్రతలంటే ఎవడు మాత్రం నమ్ముతాడు? చుట్టుపట్ల మొగాళ్లందరూ భార్య మిండగాళ్లనుకొంటాడు.

పెళ్లి చేసుకొన్నప్పుడు ఇవన్నీ ఏం తెలుస్తాయి? 'కుర్రవాడు సంపాదించి, పెళ్లానికింత తిండి పడేయగలడు. బుద్ధిమంతుడు' అనుకొన్నారు. పెళ్లి



చేసేశారు. ఇప్పుడు అనుభవిస్తోంది ఈ ర ం ^ ప్ కోత. కదిలినా, మెద ిినా, వివ్వ్ాః అనుమానం "నీ రంకు మొగుడు ^ర్తుకొచ్చాడా?" అంటాడు.

తనకు ఎవరితోనూ తిరగాలన్న కోరి కేమీ లేదు. మొగుడికి ప్రేమ లేక పోవు లేదు. తను పాతివ్రత్యం పాటిస్తున్న, మొగుడు ఇలా అనుమానించడం తగునా? అనేదే బాధ. ఏ సాక్ష్యం లేకపోయినా తన కెవరితోనో సంబంధం ఉందని ఆయన ఎందుకనుకోవాలన్న ఉక్రోషం.

ఆయనలో ఈ అనుమానించే లక్షణం పోయే వరకు తను మనిషిలా బతకలేదు. అనుక్షణం భయం భయంతో బతకాలి. అయితే ఈ అనుమాన పిశాచం వదల్చడం ఎలా? పిశాచాలు తొందరగా వదులుతాయా? జాగ్రత్తగా 'ఎనలైజ్' చేసి ఆలోచిస్తే కొంతవరకు మార్గం తోచకపోదు.

తనకు ఎవరితోనో అక్రమ సంబంధం వుందని భర్తకు అనుమానం. ఆ అనుమానంనుంచి పుట్టిందే అసూయ. ఆ అసూయ నుండి కోపం, తనను అవమానించడం. ఆయనతో ఎవరూ అక్రమ సంబంధం పెట్టుకోలేదు కాబట్టి 'అది తనకు మాత్రం వుండటమేం?' అన్నబాధ.తనను కష్టపెట్టాలన్న కాంక్ష కసి తీర్చుకోవాలన్న తపన.

తనకు ఇంకో మొగుడు లేడని ఎంత చెప్పినా నమ్మించలేదు. అది అసాధ్యం. మరి గత్యంతరం? 'ఇద్దరూ ఒకే బాటలో వున్నాం' అని నమ్మించడం సులభం. అంటే ఆయనకే అక్రమ సంబంధం ఎవరితోనైనా వుండాలి. అప్పుడు అసూయ వుండదు. 'దానికొక్కత్తికేనా ఎఫైర్ వుండేది? నా ఎఫైర్స్ నాకున్నాయి' అని తృప్తిపడి, అసూయ పోవచ్చు. కోపం పోవచ్చు. అనుమానం ఎలాగూ పోదు. ఇవి లేకపోతే చాలు కొంతవరకూ బండిని ఈడ్చుకు రావచ్చు. ఈ లాజిక్‌లో లోపం వున్నట్టనిపిస్తున్నా ఇంతకంటే మెరుగైనది తట్టడం లేదు.

అయితే ఆయనకు అక్రమ సంబంధం నెలకొల్పడం ఎలా? మనిషి ఏ మాత్రం బాగుండడు. మాట నేర్పుగానీ, ఆకట్టుకునే లక్షణంగానీ ఏమీ లేవు. ఏ ఆడది వరిస్తుంది అలాంటి వాణ్ని? పోనీ పెళ్ళికాని క్రితం అయితే అతని ఉద్యోగం చూసి ఏ కన్నెపిల్లయినా కట్నం మిగుల్చుకొందామని వలేసేదేమో! ఇ~~ పెళ్ళయిన తర్వాత ఎవత్తికి కావాలి? అసలీయనకి ధైర్యమూ లేదు.

ఆలోచిస్తే పనిమనిషి సీతాలు తట్టింది. డబ్బిస్తే ఒప్పుకొంటుందేమో! వ్యవహారం చిత్రంగా వుంది! భర్తతో రంకు నడపమని భార్య డబ్బు లివ్వడమా!కానీ తప్పదేమో. సీతాలయితే గుట్టురట్టవ్వకుండా వుంటుంది.

మూర్తికి హఠాత్తుగా మెలకువ వచ్చింది. ఎవరో మంచం కుదిపినట్టయింది. కళ్లు తెరచిచూస్తే సీతాలు ఒంగి మంచంకింద తుడుస్తోంది. 'బహుశా పొరపాటున మంచం ఊపిందేమో! తను లేచినట్టు గమనించలేదేమో! ఒంగి శ్రద్ధగా తుడుస్తోంది. చాలీచాలని జాకెట్టులోంచి ఆమె అందాలు చీలికతో సహా స్పష్టంగా కనబడుతున్నాయి. కళ్లు అరమోడ్పుగా మూసుకొని వాటిని చూస్తూవుంటే సరి' అనుకొని నిద్ర నటించాడు.

సీతాలు కాస్త పైకిలేచింది. పల్చటి పొట్ట, లోతైన బొడ్డుకూడా కనబడ్డాయి. 'బొడ్డుకీ, చీరకీ మధ్య ఎంత దూరం వుంది? మూడు అంగుళాలా? నాలుగు అంగుళాలా? కొలిచి చూడాలనిపించింది– అతనికి బొడ్డులో వేలుపెట్టి గిరగిరా తిప్పాలనిపించింది.

అంతలో సీతాలు చీపురు పక్కన పడేసి చెయ్యి అతని ఛాతీమీదకు తెచ్చింది. మూర్తి కంగారు పడ్డాడు. ఆమె అతని ఛాతీ వెంట్రుకలపై సుతారంగా అరచెయ్యి పోనిస్తూ అతని నాభిదాకా వెళ్ళింది.'మూర్తికి మతిపోయింది.' మెలకువ వచ్చివుండకపోతే ఆమె అలా చెయ్యి పోనిచ్చినట్టు తనకు తెలిసి వుండేది కాదు. ఎందుకలా చేస్తోంది? తన ఛాతీ అలా వుండటం దానికిష్టమా? తనకి ఒంటిమీద రోమాలెక్కువని ఇన్నాళ్ళూ తనని తాను తిట్టుకొనేవాడు. అలా నచ్చే ఆడాళ్లూ వున్నారన్నమాట. నిజమే! కోట్లాది ఆడవాళ్ళుంటే ఆడది ఇది మెచ్చుతుంది, అది మెచ్చదు 'అని చెప్పడం ఎలా? కోటి మందికి కోటి అభిరుచులుంటాయి తనంటే దీనికి వెర్రేమో!'

సీతాలు చేతిని తటాలున వెనక్కి తీసుకుంది. జాకెట్లో పిన్నీసు గుచ్చుకుందేమో. పైట తీసి పిన్నీసు తీసేసింది. పరిమాణంలో పెద్దగాలేకున్నా నిటారుగా వున్న రొమ్ములు బయట పడ్డాయి. అంతలో కొప్పుముడి విడినట్టుంది. చేతులెత్తి జుట్టు ముడి వేసుకొని జాకెట్టు పిన్ను పెట్టుకునేంతలో మూర్తికి అరచేతిలో దురదపుట్టింది.
కానీ ధైర్యం చేయలేదు. భార్యవచ్చే అలికిడి అవటంతో సీతాలు మంచం పక్కనుంచి తుడుచుకుంటూ మెల్లగా కదిలిపోయింది.

మర్నాడు మూర్తికి అదే టైముకి మెలకువ వచ్చింది. ఆవేళ కళ్లు తెరిచే సరికి నేలమీద పాకుతూ తుడుస్తోంది సీతాలు. ఆమె పిరుదులు లయబద్ధంగా అతని కళ్లముందు కదులుతుంటే ఇక ఆపుకోలేక చిన్న తాళం వేసాడు మూర్తి. సీతాలు చివాలున వెనక్కి తిరిగింది. ఆమె పాలిండ్లు 'గుడ్ మార్నింగ్' అన్నట్టనిపించి అతనికి నోట తడి ఆరిపోయి దాహం వేసింది.

"ఏం బాబూ, అమ్మగారు స్నానాలగదిలో తలంటుకొంటున్నారని తెలిసి ఏషాలేస్తున్నారా?" అంది చిరునవ్వు నవ్వుతూ

"రేణుక దగ్గర్లో లేదా?" అన్నాడతడు ఆశ్చర్యానందాలతో.

"అబ్బ! తెలీనట్టే అడుగుతున్నారు. ఆ బుంగమూతి సూడ. దుప్పట్లో నన్ను దాచేసి 'సీతాలెక్కడ?' అని అడిగేట్టున్నారు"

"ఇద్దరూ పక్కపక్కన పడుక్కొంటే ఈ దుప్పటి చాలదు తెలుసా"

"దుప్పటి సరిపోయేట్టే పడుక్కొంటే సరి" అంటూ సీతాలు చెంగున అతనిపై బడి దుప్పటి తలారా కప్పేసింది. సీతాలు తమకానికి మూర్తి తికమక పడిపోయాడు. చప్పుడుకాకుండా ముద్దులు పెట్టడం అతనికి చాతకాలేదు. రేణుక స్నానంచేసి వచ్చేలోపున ఇద్దరూ తడిసిపోయారు. మూర్తి మళ్లీ నిద్రలోకి, సీతాలు పక్కవాటాలోకి జారుకున్నారు.

రెండు, మూడుసార్లు ఎవరి కంటా పడకుండా సీతాల్ని అనుభవించే సరికి మూర్తికి ఆత్మవిమర్శ పెరిగింది. 'తను ఇన్నాళ్లు పట్టించుకోకగానీ లేకపోతే తన వెంటా ఆడవాళ్లు పడే వాళ్ళు మాట. పనిమనిషితో ప్రణయం కూడా గొప్పేనా అని అనుకోకూడదు. తను ఏ చొరవ తీసుకోకపోయినా వచ్చి ఒళ్లో పడింది. అదీ విశేషం. పోనీ డబ్బు కోసం చేస్తోందా అంటే కానీ డబ్బు

## పాపం ఊర్మిళ



కమల్‌హాసన్ నటించిన 'ఇండియన్' (తెలుగులో భారతీయుడు)లో ఊర్మిళ ధరించిన దుస్తులు బహుళ జనాదరణ పొందాయి. ఆ దుస్తుల్లో ధగధగ మెరిసిపోయిన ఊర్మిళ మరోసారి వార్తల్లోకి వచ్చింది. తన అందచందాల్ని అర్ధనగ్నంగానే కాదు, దుస్తుల్లోనూ బహిర్గత పరచవచ్చని ఆమెకు తొలిసారిగా అర్థమైంది.

అయితే ఊర్మిళకు ఇప్పుడు దుర్బుద్ధి కలిగింది. తనకు అద్భుతమైన దుస్తులు తయారుచేసిన డిజైనర్ మనీష్ వేళ్ళు కత్తిరించాలని ఆమె ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తోంది. తాజ్ మహల్‌లోని రాళ్ళను చెక్కిన శిల్పుల బొటనవేళ్ళను షాజహాన్ కోసేసినట్టు ఓ కథ ప్రచారంలో వుంది. ఊర్మిళ కూడా షాజహానులా ప్రవర్తిస్తోంది. తనకు దుస్తులు తయారుచేసిన డిజైనర్ మనీష్ మరో హీరోయిన్‌కి అలాంటి దుస్తులు తయారుచేయకూడదని ఆమె తాపత్రయపడుతోంది. అయితే ఇది ఆమె గొంతెమ్మ కోరిక అని అందరికీ తెలుసు.

డిజైనర్ మనీష్ మాత్రం ఆమె కోరికను మన్నించకుండా 'ఖామోషీ' చిత్రంలో మనీషా కొయిరాలా కోసం తన దుస్తుల మాయాజాలాన్ని మరోసారి ప్రదర్శించాడు.

—ఎస్.ఎన్.

అడగలేదు. ఇవ్వబోయినా పుచ్చుకో లేదు.

ఆలోచిస్తే ఇంకోటి కూడా తడు తోంది. అక్రమ సంబంధం పెట్టు కోవడం ఇంత సులభం అన్నమాట. ప్రయత్నమేమీ లేకుండా తనకే ఒకరు దొరికినప్పుడు ఆడవాళ్లకు దొరకటం ఇంకా సులభం అన్నమాట. తన భార్యకు కూడా ఇంటి పక్కవాళ్లో, పనివాళ్లో ఎవరో సులభంగా దొరుకు తున్నారన్న మాట.

అంతేకాదు సీతాలుతో వ్యవహారం గుట్టుగా సాగుతోంది. భార్యకు కూడా అనుమానం రాకుండా, తను పక్కిం టికి వెళ్లినప్పుడో, స్నానం చేసేటప్పుడో టైము దొరుకుతూనే వుంది. అంటే రంకు సాగించడం కూడా సులభమే మన్న మాట. తనకంటే భార్యకు టైము ఎక్కువ దొరుకుతుంది. తను మధ్యాహ్నమంతా ఇంట్లో వుండదు కదా, త్వరగా ఆఫీసునుంచి వచ్చి పడితే ఏం లాభం? జరగవలసినదంతా మధ్యాహ్నమే జరిగిపోతూంటే?

ఇన్నాళ్లు భార్య శీలం మీద అను మానం వుండేది. కానీ అలా జరగ టానికి వీలు పడదేమోనన్న ఆలోచన కూడా వెంట వెంటనే వచ్చి బ్రేక్ వేసేది. తల్లి విషయంలో చిన్నాయన ఇంట్లో ఖాళీగా ఎప్పుడూ అందుబా టులో వుండేవాడు. అటువంటి ప్రమా దాలకు దూరంగా భార్యను పెట్టాను కదా అని ఇన్నాళ్లూకాస్త ధైర్యం. ఇప్పుడు సీతాలు అనుభవం తర్వాత తెలిసి వచ్చిందేమిటంటే ఎన్ని జాగ్రత్తలు తీసు కున్నా, అక్రమ సంబంధం పెట్టు కొందామనుకొనే వాళ్లకి ఎవళ్లో ఒకళ్లు దొరుకుతారు. బయటపడకుండా వ్యవ హారం సాగిస్తారు కూడా.

ఆ మాట సీతాలుతో అంటే కొట్టి పారేసింది. "మీరనుకొనేటంత ఏజీ కాదులెండి. అవతలి వాళ్లక్కూడా ఇంగితం తెలియాల. మొగాడు బోర ఇరుసుకొని నలుగురితో చెప్పేస్తే ఆడది అల్లరయిపోదూ, మొగుడికి తెలి సిపోదూ. మీరలాగ టాంటాం సేయనే మీ దగ్గరకి చేరా" అంది. అది చెప్పిన దాంట్లోనూ పాయింటుంది కానీ రేణుకను గట్టిగా కనిపెట్టి చూడాలి. ఎవడితోనూ కులుకుతూనే వుండి వుంటుంది.

# హీరోలదే రాజ్యం



ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్, మరో సుందరి నమ్రత శిరోడ్కర్‌లు ఓ షూటింగ్‌లో గొప్పగా నిరాశ చెందారు. వాళ్లిద్దరు హీరోయిన్లుగా నటిస్తున్న 'అల్‌బేలా' అనే ఈ చిత్రం షూటిం గ్‌కి ఇద్దరూ సరైన సమయానికే హాజరయ్యారు. అయితే ఆలస్యానికి మారు పేరుగా ప్రసిద్ధిగాంచిన హీరో గారు గోవింద గంట ఆలస్యంగా షూటింగ్‌కి హాజరయ్యాడు. అంతవ రకు చిరుబురులాడుతూ గోవింద మీద పీకలదాకా కోపంతో ఎదు రుచూస్తున్న ఇద్దరు తారామణులకు ఆలస్యంగా వచ్చిన గోవింద చిరున వ్వుతో విష్‌చేస్తూ లోపలికెళ్లడం చూసి అరికాలి మంట నెత్తికెక్కింది. అయితే వారి కోపాన్ని ఎవరూ పట్టించుకో లేదు. యధాలాపంగా ముహూర్తం షాట్ తీసుకోవడం జరిగింది.

—ఎస్.ఎన్.

భార్యమీద అనుమానం, కోపం పెర గడంతో మూర్తికి అసహనం కూడా పెరిగింది. సీతాలు పొందులోనే శ్రమించేవాడు. అవసరాలు పెరిగినం తగా అవకాశాలు పెరగకపోవడంతో ఓసారి సీతాలు దాని గదికే రమ్మన మంది మూర్తిని.

'కాంప్లెక్స్‌లో ఓ మూల గుడిసెలో దానితో పొర్లటమా, ఛీ' అనిపించినా ఒళ్లు చేసే అల్లరి భరించలేక వెళ్లాడు మూర్తి.బయటకు వస్తూంటే మూతి దగ్గర వాటాలోవుండే బామ్మగారి కళ్ల బడ్డాడు. ఆవిడ 'హవ్వ... హవ్వ' అంటూ బుగ్గలు నొక్కుకుని, 'పోయే కాలం, పిదప బుద్ధులు' అంటూ గొణుక్కోవడం మొదలెట్టింది. మూర్తి చాలా సిగ్గుపడ్డాడు, భయపడ్డాడు.

ఈ వ్యవహారం తననుకొన్నంత సులభం కాదేమో ననిపించింది. కానీ అది భార్య చెవిన పడినట్టు లేదు. ఆమె తనను నిలదీయక పోవడంతో ధైర్యం చెప్పకున్నాడు.

ధైర్యం చేసి మళ్లీసారి సీతాల్నడిగితే 'ఎక్కడంటారు?' అంది. 'నీ గుడిసె మాత్రం వద్దు. మా ఇంట్లోనే కానిద్దాం. ఆదివారం మధ్యాహ్నం రేణుకను రేషన్ షాపుకు తరుముతాను. నాకు తల కాయ నొప్పిఅని చెప్పి ఇంట్లో వుండి పోతాను వచ్చేయ్" అన్నాడు.

ఆదివారం మధ్యాహ్నం కార్యక్రమం సాగుతుండగా వీధి గుమ్మం దగ్గర అలికడవగానే సీతాలు అదిరిపడింది. పైలేచి, పైనున్న మూర్తిని తోసేసి అలాగే వంటింటివైపుకు పరుగెట్టింది.

'కంగారు పడక, వీధి తలుపు వేసుం దిగా, అయినా అలాగ దిగంబరంగా పరిగెడితే అందరికీ తెలియదూ...' అంటూ వెనకా లే పరిగెట్టాడు మూర్తి. కంగారులో కాబోలు, సీతాలు వంటిం ట్లోంచి పెరట్లోకి వెళ్లే తలుపు తోసే సింది. ఎదురుగా కనబడినది రేణుక!

"ఈ నోటు మారదంటే మధ్యలోనే తిరిగి వచ్చాను. మీ నిజ స్వరూపం బయట పడింది. మీ బుద్ధి ఇలాంటిది కాబట్టే లోకంలో అందర్నీ అనుమానిస్తు న్నారని తెలిసి వచ్చింది. ఛీ, ఇంకొకరి గురించి అనడానికి నోరెలా వస్తుందో, రంకు అనేది ఏనాటికైనా బయట పడుతుందని తెలీదూ?" అంటూ దులి పేసింది రేణుక.

'నిజమే, రంకు గుట్టుగా సాగదు. తన భార్య రంకు సాగించి వుంటే ఈ పాటికే బయట పడేది. రెండు నెలలు తిరక్కుండా తనది బయట పడలేదూ, అలాగే ఆమెదీనూ. తను అలాంటిది అయి వుండదు. ఇన్నాళ్లూ తనే తప్పుగా ఆలోచించాడు" అని పశ్చాత్తాప పడ్డాడు మూర్తి. మనస్ఫూ ర్తిగా క్షమాపణలు చెప్పకొన్నాడు.

మొగుడి శరీరం మైలపడినా, మనస్సు శుభ్ర పడినందుకు సంతో షించింది రేణుక. మొదట్నించి చివరి వరకూ తను చెప్పినది తూ.చా తప్ప కుండా చేసినందుకు సీతాలుకు వెండి ఉంగరం కొనిపెట్టింది.

ఇదీ రేణుక కథ. ఆర్నెల్లు తిరిగి వచ్చేసరికి మరొకరు...


## తెల్లమచ్చలు

అత్యంత శీఘ్రంగా, ప్రభావశీలియైన మందుతో తెల్లమచ్చ రంగు మారి, నెమ్మదిగా శరీరం రంగులో మచ్చ లేర్పడు కారణం దూరం చేస్తూ కల్సిపోవును. పరీక్షించుటకు 7 రోజుల మందు ఉచితంగా పంపుతాము. మిగిలిన వైద్యాలతో విసుగు, నిరాశ చెందితే మాకు రోగి వయస్సు, మచ్చల వివరములతో వ్రాయండి.

## గుప్తరోగము

స్వర్ణభస్మము, కేసరి, కస్తూరి, ముత్యము, రజిత భస్మములు, మూలికలతో తయారుచేసిన ఔషధములతో స్వప్నదోషములు, శుక్రహీనత, ధాతుచింత, నరముల బలహీనత, అంగదోషము వంటివి పోవును. ఆనందకరమైన వైవాహిక జీవితాన్ని పొందవచ్చును. పరీక్షార్థం 7 రోజుల ఉచిత మందు పంపగలము. రోగి వయసు వివరములతో వ్రాయండి. పూర్ణచికిత్స కలదు.

## జుట్టుతెల్లబడుట, రాలుట

చిరుప్రాయంలో జుట్టు తెల్లబడుట రాలుటకు విలువైన వనమూలికలతో తయారుచేయబడిన మా హెయిర్‌టోన్ ® మందు కలదు. నల్లని ఒత్తైన జుట్టు, దట్టముగా పెరిగి జ్ఞాపకశక్తి పెరిగి, మెదడును చల్లపర్చును. రోగి వయస్సు వివరములతో తెల్పండి. ఒక్క కోర్సు 100, స్పెషల్ కోర్సు 150/–

BHARGAV CLINIC (AS 2)

P.O. KATRISARAI (GAYA)